


PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | గురువారం 16, జులై 2026 | సంపుటి :1 సంచిక : 193 | పేజీలు : 8 , వెల.2.00



సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై

## దాఖలైన పిల్.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు..



నోయిడాలో భారీ

## అగ్ని ప్రమాదం.. ఇద్దరి మృతి



మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ..

## రెబల్ తృణమూల్ వర్గంలో చేరిన మదన్ మిత్ర



తుది దశకు అహ్మదాబాద్ విమాన

## ప్రమాద దర్యాప్తు: కేంద్రమంత్రి

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దర్యాప్తు తుది దశకు చేరిందని కేంద్ర పౌర విమానమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అతి త్వరలోనే ఈ ప్రమాదానికి సంబంధించిన తుది నివేదిక వస్తోందని పేర్కొన్నారు. త్వరగా నివేదిక ఇవ్వడం కంటే.. ప్రమాదం అసలు నిజాన్ని బయటపెట్టడమే తమకు ముఖ్యమని తెలిపారు.



ఫ్యూచర్ సిటీకి స్టెప్పింగ్

# స్టోన్‌గా అమెజాన్ డేటా సెంటర్

- 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటాం
- భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యం
- కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్
- నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తాం
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టాం
- డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తాం
- ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్
- ఫార్చ్యూన్ కంపెనీలకుహబ్‌గా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు.

వార్త 2లో





హసీనా వస్తే స్వాగతిస్తాం..

## కానీ ఉరిశిక్ష తప్పదు: బంగ్లాదేశ్ సంచలన వ్యాఖ్యలు!

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఈ ఏడాది తన స్వదేశానికి తిరిగి వెళ్లిపోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి దేశానికి తిరిగి వెళ్లి 'అవామీ లీగ్' పార్టీని మళ్లీ బలోపేతం చేయాలని హసీనా భావిస్తున్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

ఈనెలలోనే 50

## నామినేటెడ్ పోస్టుల భర్తీ..



ఈ నెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు.

వార్త 2లో

రూ. 2.19 లక్షల కోట్ల విలువైన 7 కీలక

## ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం



వార్త 2లో

భారతదేశ పారిశ్రామిక, మౌలిక సదుపాయాల రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఇవాళ (బుధవారం) అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో మొత్తం రూ. 2,19,353 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది.

మహిళా శిశు

## సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క కీలక సమీక్ష

మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క ఈరోజు(బుధవారం) సచివాలయంలో కీలక సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్లు, పప్పు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.



## గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా పేలుడు.. ఐదుగురికి గాయాలు

జిల్లాలోని మనోహరాబాద్ మండల కేంద్రంలోని పరికిబండలో ప్రమాదం జరిగింది. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ నుంచి కమర్షియల్ సిలిండర్‌లోకి గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా పేలుడు సంభవించింది. ప్రమాద తీవ్రతకు గదిలోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. పేలుడు శబ్దానికి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురై పరుగులు తీశారు.



# సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై దాఖలైన పిల్.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు..

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఢిల్లీ హైకోర్టు స్పందించింది. వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిని అత్యంత తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. కేంద్రానికి, ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఆయనకు ఇప్పటివరకు అందించిన వైద్య సహాయం, తీసుకున్న చర్యలపై సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.సోనమ్ వాంగ్‌చుక్ ప్రస్తుతం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఆయన ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోందని, ఇప్పటికే సుమారు 8.5 కిలోల బరువు తగ్గారని, పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని పిల్ దాఖలైంది. ఆయన ప్రాణాలను కాపాడేందుకు అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని, అవసరమైతే ద్రవాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోర్టును పిటిషనర్ కోరారు.ఈ అంశాన్ని అత్యవసరంగా విచారించిన హైకోర్టు, వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై ఏ చర్యలు తీసుకున్నారో వివరించాలని కేంద్రాన్ని, ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది . అలాగే ఆయనకు తక్షణ వైద్య సాయం అందించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై కూడా వివరణ కోరింది. విద్యా వ్యవస్థలో జరిగిన అవకతవకలపై జరుగుతున్న కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి మద్దతుగా వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.

# నోయిడాలో భారీ అగ్నిప్రమాదం.. ఇద్దరి మృతి

నోయిడా, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నోయిడాలోని మామురా గ్రామంలో బుధవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారని పోలీస్ ఉన్నతాధికారి వెల్లడించారు. 50 కుటుంబాలను రక్షించినట్లు తెలిపారు. ఎలక్ట్రిక్ బైక్‌లో చెలరేగిన నిప్పురవ్వలే ఈ ప్రమాదానికి కారణమని చెప్పారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆరా తీశారు. సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ అగ్నిప్రమాదంపై తమకు సమాచారం అందిన వెంటనే ఏడు అగ్నిమాపక వాహనాలతోపాటు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారని జాయింట్ కమిషనర్ రాజీవ్ నారాయణ్ వెల్లడించారు. ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు సిబ్బంది శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ అగ్నిప్రమాదం వల్ల భారీగా పొగ వ్యాపించడంతో.. ఇద్దరు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని అన్నారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. వారి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. ఈ ప్రమాదం జరిగిన భవనంలో బేస్‌మెంట్‌లో కాకుండా.. గ్రౌండ్ ఫ్లోర్‌లో వాహనాల పార్కింగ్ ఉందని వివరించారు. ఆ ప్రాంతం నుంచి పొగ పైకి వ్యాపించి.. ఆ భవనంలో నివసిస్తున్న వారిపై ప్రభావం చూపిందని పోలీస్ జాయింట్ కమిషనర్ తెలిపారు.

# మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ.. రెబల్ తృణమూల్ వర్గంలో చేరిన మదన్ మిత్ర

కోల్‌కతా, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరో పెను సంచలనం నమోదైంది. మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ (ఎవీజ) అధినేత్రి మమతా బెనర్జీకి కోలుకోలేని విధంగా గట్టి షాక్ తగిలింది. టీఎంసీలో కీలక నేత, మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడిగా పేరుగాంచిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మదన్ మిత్ర పార్టీకి గుడ్‌బై చెప్పారు. రీతాబ్రతా బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు టీఎంసీ వర్గంలో ఆయన చేరడం బెంగాల్ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.
వన్‌మ్యాన్ షోగా మారిన తృణమూల్.. మదన్ మిత్ర సంచలన వ్యాఖ్యలు కమర్హతి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మిత్ర పార్టీని వీడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ లక్ష్యంగా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. 'పార్టీ నాశనమైపోతోంది.. పడవ మునిగిపోతోంది. ప్రజలు చనిపోతున్నారు. అయినా సరే, అభిషేక్ బెనర్జీని ఎలాగైనా కాపాడుకోవాలనే ధోరణిలోనే పార్టీ నిర్ణయాలు ఉన్నాయి. అభిషేక్ కనీసం ఆరు నెలలు లేదా ఏడాది పాటు పక్కకు తప్పుకోవాలని, పార్టీని మేము నిర్మిస్తామని స్వయంగా ఆయనకే సూచించాను. కానీ ఆయన దానికి నిరాకరించారు. పార్టీ అందరిదీ కాకుండా.. కేవలం అభిషేక్ బెనర్జీ చుట్టూనే తిరుగుతోంది.' అంటూ మదన్ మిత్ర సంచలన ఆరోపణలు గుప్పించారు.

# తుది దశకు అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు: కేంద్రమంత్రి

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దర్యాప్తు తుది దశకు చేరిందని కేంద్ర పౌర విమానమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అతి త్వరలోనే ఈ ప్రమాదానికి సంబంధించిన తుది నివేదిక వస్తోందని పేర్కొన్నారు. త్వరగా నివేదిక ఇవ్వడం కంటే.. ప్రమాదం అసలు నిజాన్ని బయటపెట్టడమే తమకు ముఖ్యమని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదికపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. గతేడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ ఇండియా ూ×-171 బోయింగ్ విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే.ఈ ప్రమాదంలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో పాటు భూమిపై ఉన్న 19 మంది.. మొత్తం 260 మంది మృతిచెందారు. ఈ ఘటనలో విమాన వ్యవస్థలు, బ్లాక్ బాక్స్ డేటా, ఇంజిన్ భాగాల విశ్లేషణలో ూూ×దీ కీలక పురోగతి సాధించింది. పౌర విమానయాన శాఖకు ఐదు ప్రధాన డిమాండ్లతో బాధితుల కుటుంబ సభ్యులు లేఖలు రాశారు. ఫైనల్ రిపోర్ట్ ఇచ్చే ముందు స్వతంత్ర 'ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్ వాలిడేషన్ టెస్టులు' నిర్వహించాలని డిమాండ్ చేశారు. దర్యాప్తు పురోగతిపై ప్రతి 15 లేదా 30 రోజులకు ఒకసారి కుటుంబాలకు అధికారికంగా సమాచారం అందించాలని అధికారులకు కేంద్రమంత్రి సూచించారు.ఈ కేసు విచారణ బృందంలో బోయింగ్ 787 నడిపిన అనుభవం ఉన్న సీనియర్ కమర్షియల్ పైలట్‌ను చేర్చాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు చట్టపరమైన హక్కులను కోల్పోయేలా బాధితులపై ఎలాంటి బలవంతపు ఒప్పందాల సంతకాలు చేయించవద్దని అధికారులను కేంద్రమంత్రి ఆదేశించారు. ఈ ఘటనపై తుది నివేదిక విడుదలకు ఓ కచ్చితమైన కాలపరిమితిని ప్రకటించాలని కుటుంబ సభ్యులు కోరారు. బాధితుల కుటుంబ సభ్యుల లేఖపై కేంద్రమంత్రి స్పందించారు. అంతర్జాతీయ దర్యాప్తు నిబంధనల ప్రకారమే విచారణ వేగంగా సాగుతోందని కేంద్రమంత్రి రామ్మోహన్ స్పష్టం చేశారు.

# ఫ్యూచర్ సిటీకి స్టెప్పింగ్ స్టోన్‌గా అమెజాన్ డేటా సెంటర్

**2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటాం**

**భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యం**

**కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్**

**నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తాం**

**మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టాం**

**డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తాం**

**ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్**

**ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్**



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామి కవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది.12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈనెలలోనే 50 నామినేటెడ్ పోస్టుల భర్తీ..

## మహేశ్ గౌడ్ కీలక ప్రకటన

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఈ నెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు.ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికీ గాంధీభవన్ రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు. నలుగురు ఐదుగురు మినహా అందరు డీసీసీ అధ్యక్షుల పనితీరు బాగుందని మహేశ్ గౌడ్ కితాబిచ్చారు.

# హసీనా వస్తే స్వాగతిస్తాం.. కానీ ఉరిశిక్ష తప్పదు: బంగ్లాదేశ్ సంచలన వ్యాఖ్యలు!

ఇంటర్‌నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఈ ఏడాది తన స్వదేశానికి తిరిగి వెళ్లిపోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి దేశానికి తిరిగి వెళ్లి 'అవామీ లీగ్' పార్టీని మళ్లీ బలోపేతం చేయాలని హసీనా భావిస్తున్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. షేక్ హసీనా బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లటంపై ఆ దేశ ప్రధాని తారిఖ్ రెహమాన్ అడ్వైజర్ జహీద్ ఉర్ రెహమాన్ స్పందించారు. షేక్ హసీనా నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. బంగ్లాదేశ్‌కు వస్తే ఉరి శిక్ష తప్పదని స్పష్టం చేశారు.మంగళవారం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ... 'హసీనా రాకను స్వాగతిస్తున్నాం. ఆమెను ఉరి తీయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఉరి శిక్షను ఆపడానికి హసీనా ప్రపంచంలోనే అత్యుత్తమ న్యాయవాదులను ఢాకాకు రప్పించుకోవచ్చు. బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (×జు-దీణ)లో జరిగే విచారణ అత్యంత పారదర్శకంగా ఉంటుంది. దీన్ని అంతర్జాతీయ పరిశీలకులు కూడా పర్యవేక్షించవచ్చు. కోర్టులో సరైన వాదనలు జరిగితే గతంలో హసీనాకు పడిన ఉరిశిక్ష తీర్పును సవరించే అవకాశం ఉంది. ఆమె నిర్దోషిగా కూడా విడుదల కావచ్చు' అని ఆయన పేర్కొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క కీలక సమీక్ష

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క ఈరోజు(బుధవారం) సచివాలయంలో కీలక సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్లు, పప్పు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. టేక్ హోమ్ రేషన్ (౧ఎ=) పంపిణీలో వేగం పెంచాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, 3 నుంచి 6 ఏళ్ల చిన్నారుల హాజరును పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. పలు పథకాల కింద బడ్జెట్ విడుదల, వ్యయంపై జిల్లాల వారీగా పనితీరును పరిశీలించారు. అంగన్వాడీ 'తొలిముద్ద' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా పేలుడు.. ఐదుగురికి గాయాలు

మెదక్,

జిల్లాలోని మనోహరాబాద్ మండల కేంద్రంలోని పరికిబండలో ప్రమాదం జరిగింది. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ నుంచి కమర్షియల్ సిలిండర్‌లోకి గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా పేలుడు సంభవించింది. ప్రమాద తీవ్రతకు గదిలోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. పేలుడు శబ్దానికి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో ఐదుగురు బీహార్‌కు చెందిన వలస కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. గాయపడిన వారు రాజేష్, గంగారాం, సంజీవ్, లాలాన్, దబల్ నాథ్‌గా గుర్తించారు.నిన్న(మంగళవారం) రాత్రి ఈ ప్రమాదం జరిగింది. అయితే వంట చేస్తుండగా గ్యాస్ పేలిందంటూ నమ్మించేందుకు అక్కడి వారు ప్రయత్నించారు. ఈరోజు ఉదయం పోలీసులు వెళ్లి చూడగా అసలు విషయం బయటపడింది.

# రూ. 2.19 లక్షల కోట్ల విలువైన 7 కీలక ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

ఢిల్లీ,

భారతదేశ పారిశ్రామిక, మౌలిక సదుపాయాల రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఇవాళ (బుధవారం) అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో మొత్తం రూ. 2,19,353 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది.దేశాన్ని సెమీకండక్టర్ల తయారీలో గ్లోబల్ హబ్‌గా మార్చడం, మొబైల్ ఉత్పాదనను పెంచడం, ఎరువుల రంగంలో స్వయంసమృద్ధి సాధించడంతో పాటు వారణాసిలో ప్రతిష్టాత్మక ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. క్యాబినెట్ భేటీ అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.



# గోవధ నిషేధంపై మద్రాస్ హైకోర్టు తీర్పుపై స్టే

## తీర్పుకు సవరణ అవసరమన్న సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ,

తమిళనాడులో గోవధను పూర్తిగా నిషేధిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుకు 'సవరణ' అవసరమని పేర్కొంటూ, ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం పెద్ద ఊరటనిచ్చింది. బక్రీద్ పండుగ సందర్భంగా లేదా మరే ఇతర రోజుల్లోనైనా రాష్ట్రంలో ఆవులు, దూడల వధ జరగకుండా చూడాలంటూ మే 27న మద్రాస్ హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం తన వాదనలను వినిపించింది. రాష్ట్రంలో అమలులో ఉన్న చట్టం ప్రకారం.. కొన్ని నిర్దిష్ట కేటగిరీల ఆవులను, అనుమతించిన ప్రాంతాలలో వధించడానికి చట్టబద్ధమైన అనుమతి ఉందని ప్రభుత్వం పేర్కొంది. 'చట్టంలోని నిబంధనలు ఓ నిర్దిష్ట పక్రియకు అనుమతిస్తున్నప్పుడు, దానికి విరుద్ధంగా కోర్టులు న్యాయపరమైన ఆదేశాలు జారీ చేయడం చట్టబద్ధంగా చెల్లదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో వాదించింది. మద్రాస్ హైకోర్టుకు చెందిన జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్, జస్టిస్ వి. లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం.. ఆగస్టు 1976 నాటి ఓ ప్రభుత్వ ఉత్తర్వును (ఉక్త) ఆధారంగా చేసుకుని ఈ నిషేధాన్ని విధించింది. పాల ఉత్పత్తిని పెంచడానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి 1976లో గోవధను నిషేధిస్తూ ఆ ఉత్తర్వు ఇచ్చారు. తీర్పును రాసిన జస్టిస్ స్వామినాథన్.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 ప్రకారం ఆవులు, దూడలు, ఇతర పాడి పశువుల వధను నిషేధించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిషత్ చర్చల్లో కూడా శ్రీకృష్ణుని కాలం నుంచి ఆవు మన నాగరికతతో ముడిపడి ఉన్న అత్యంత గౌరవనీయమైన జంతువుగా పేర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. తమిళనాడులో సంప్రదాయకంగా బక్రీద్ పండుగ సమయంలో ముస్లింలు స్థానిక నిబంధనలకు లోబడి ప్రైవేట్ ప్రాంగణాల్లో లేదా మతపరమైన ప్రార్థనా స్థలాలలో జంతు బలులు ఇస్తారు. అలాగే, రాష్ట్రంలోని పలు హిందూ దేవాలయాలలో జరిగే వార్షిక ఉత్సవాల్లో కూడా జంతు బలులు ఇచ్చే సంప్రదాయం ఉంది. ఇటువంటి బలులను కేవలం లైసెన్స్ పొందిన కసాయిఖానాలకే పరిమితం చేయడం ఆచరణాత్మకంగా సాధ్యం కాదని, పండుగ రద్దీని తట్టుకునే సామర్థ్యం ఆయా కేంద్రాలకు లేదని కమ్యూనిటీ నాయకులు వాదిస్తున్నారు. తమిళనాడు ప్రభుత్వం తమ రాష్ట్రంలో 'తమిళనాడు జంతు సంరక్షణ చట్టం' ఇతర నియంత్రణ నిబంధనలు ఇప్పటికే అమలులో ఉన్నాయని స్పష్టం చేసింది. జంతువులను ఎక్కడ, ఏ పరిస్థితులలో వధించాలనే దానిపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, అయితే పూర్తి నిషేధం చట్టంలో లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతానికి సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో తమిళనాడులో ఈ వివాదానికి తాత్కాలిక బ్రేక్ పడింది.

## బిజినెస్ రూల్స్‌లో సంస్కరణలు

క్రౌడ్ సోర్సింగ్ ద్వారా ఫిర్యాదుల సమాచారం

ఫైళ్ల క్లియరెన్స్ పేరిట అభివృద్ధి ఆలస్యం కాకూడదు

అవకాశాలు అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు

2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 20 శాతం వృద్ధి నమోదు

ఆర్టీజీఎస్ సమీక్షలో దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి,

ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ అనుసంధానం ద్వారా అవసరం లేని బిజినెస్ రూల్స్‌ను సంస్కరించుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బిజినెస్ రూల్స్ రీ డ్రాఫ్ట్ చేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసి సంస్కరణలు తీసుకురావాలని సీఎం నిర్దేశించారు. సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సు కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌరసేవలు, రాష్ట్రంలో యూరియా లభ్యతపై ముఖ్యమంత్రి సమీక్షించారు. దేవాదాయ, రహదారులు భవనాలు, ఏపీఎస్ఆర్టీసీ, రవాణా,అగ్నిమాపక, వ్యవసాయ శాఖలు అందిస్తున్న వివిధ సేవలు, ప్రజల నుంచి వ్యక్తం అవుతున్న సంతృప్త స్థాయిపై సీఎం సూచనలు జారీ చేశారు. ప్రోయాక్టివ్ గవర్నెన్సు అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఉన్నతాధికారులు సరైన నాయకత్వం అందిస్తేనే చిట్టచివరి వ్యక్తి వరకూ పాలనా ఫలితాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో మెరుగైన ఫలితాలు అందేలా నిర్ణయాలు ఉండాలని సీఎం సూచించారు. దేవాదాయశాఖలో ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మికతను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాల్లో విస్తృతమైన పొటెన్షియల్ ఉందని .. సరైన ప్రణాళిక ద్వారా వీటిని గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సూచనలు ఇచ్చారు. ఈ దేవాలయాలను ఆనుకుని ఆర్థిక కార్యకలాపాలు విస్తృతంగా పెరగాలన్నారు. పర్యాటక కార్యకలాపాలు పెరిగేందుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇక నుంచి అన్ని ఫిర్యాదులకు సంబంధించి క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ అర్జీదారుకూ తగిన సమాధానం కూడా ఇవ్వాలని సీఎం సూచించారు. అగ్నిమాపక శాఖలో సేవల ప్రమాణాల్ని పెంచాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా సరఫరాపై రైతు సంఘాలు, ఆర్ఎస్‌కేల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని... యూరియా దుర్వినియోగం కాకుండా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## మానవీయ కోణంలో అర్జీల పరిష్కారం

క్షేత్రస్థాయిలో ఉద్యోగులు, అధికారులు తప్పు చేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని.. దీన్ని దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని బస్టాండ్‌లలోనూ ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపర్చాలన్నారు. బస్సులు ఖచ్చితమైన సమయానికి వచ్చే అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. గత పాలనలో రాజకీయ కక్షతో కొందరి భూముల్ని 22ఏ కింద పెట్టి వివాదంలోకి నెట్టారన్నారు. ఇప్పటికి 27 లక్షల మందికి పట్టాదారు పాసుపుస్తకాలు అందించామని, ఇంకా 72 లక్షల మందికి జారీ చేయాల్సి ఉందన్నారు. శెట్టిపల్లి భూ వివాదాన్ని పరిష్కరించటం ద్వారా రైతుల సమస్యలు తీరటంతో పాటు 900 కోట్ల విలువైన భూమి ప్రభుత్వానికి వచ్చిందన్నారు. ఇలాంటి అవకాశాలనే అన్ లాక్ చేయాల్సి ఉందని సీఎం అధికారులకు సూచించారు. పీజీఆర్ఎస్‌తో పాటు వివిధ రకాలుగా వచ్చే ప్రతీ అర్జీ, ఫిర్యాదునూ మానవతా కోణంతో పరిష్కరించాలని సీఎం సూచించారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలతో పాటు వ్యక్తిగత, సామాజిక అంశాల్లో వచ్చే ఫిర్యాదులపై తగిన నిర్ణయాలు వేగంగా తీసుకోవాలన్నారు. రొటీన్‌గా ఉండే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అప్పుడే ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందని అన్నారు. గ్రీవెన్స్‌ల పరిష్కారం ఆధారంగా ఫిర్యాదులు తగ్గుతున్నాయా లేక పెరుగుతున్నాయో విశ్లేషించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయితే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందన్నారు. ఆర్టీజీఎస్ రూపొందించిన గవర్నెన్స్ దట్ నెవర్ స్లీప్స్ మాసపత్రికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సమీక్షకు మంత్రి పార్థసారధి వర్చువల్‌గా, ఆర్టీజీఎస్ నుంచి సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ముంబయిలో పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి

త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్ష

అమరావతి

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ముంబయిలో పరామర్శించారు. ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కోలుకుంటున్న డిప్యూటీ సీఎంను మంత్రి దుర్గేష్ స్వయంగా కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా వేగంగా కోలుకుంటున్నారని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు ఆయనకు ప్రస్తుతం తగిన విశ్రాంతి అవసరమని, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ నిరంతరం ప్రజాసేవ గురించే తపించడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదలకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అందించిన దిశానిర్దేశం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన పార్టీ నిర్మాణంపై చూపిస్తున్న అంకితభావాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన వారిలో మంత్రి దుర్గేష్ తో పాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ (ఏపీఎంఎస్ఐడీసీ), చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు..

## పన్ను తగ్గింపుపై కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత సభ.

కూటమి ప్రభుత్వ హయాంలో పన్ను మినహాయింపు పై హర్షం

పన్ను మినహాయిపులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి కృషి ఎనలేనిది.

విజయవాడ,

గత ప్రభుత్వాలు చేయలేని పనిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సునాయాసంగా చేసి చూపించారు అన్నారు అసోసియేషన్ ప్రతినిధులు. ఈ మినహాయిపులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఏపీ ప్రైవేట్ బస్సు అసోసియేషన్ నూతన లోగోను ఆవిష్కరించిన మంత్రి. అంతరాష్ట్ర బస్సుల పన్ను 4,000గా ఉన్న పన్నును 2, 500వరకు తగ్గింపుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని సృజన కళ్యాణ అవెన్యూ లో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రవాణా రంగ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. ప్రైవేట్ బస్సుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు. మంత్రి మాట్లాడుతూ, రవాణా రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామని తెలిపారు. రవాణా భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రవాణా రంగంలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రైవేట్ ఆపరేటర్లకు బివోటి విధానంలో టెర్మినల్ ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

## కర్నూలులో హైవేపై జాగింగ్ చేస్తుండగా దుర్ఘటన

గుర్తు తెలియని వాహనం ఢీకొని హెడ్ కానిస్టేబుల్ మృతి

కర్నూలు

జిల్లాలోని బళ్లారి చౌరస్తాలో రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఏపీఎస్పీ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ వర ప్రసాద్ రెడ్డి(43) అక్కడికక్కడే మృతి చెందారు. మంగళవారం ఉదయం హైవేపై జాగింగ్ చేస్తుండగా ఈ ఘటన జరిగింది. వాహనం ఢీకొట్టడంతో హెడ్ కానిస్టేబుల్.. వంతెన పైనుంచి కిందపడిపోయి ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ వర ప్రసాద్ రెడ్డి మృతి చెందడంపై హోం మంత్రి అనిత స్పందించారు. హెడ్ కానిస్టేబుల్ మృతి తీవ్ర విచారకరమన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందించిన ఒక పోలీసు సిబ్బందిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా నిలిచి, అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి గల కారణాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర ప్రసాద్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు హోం మంత్రి అనిత పేర్కొన్నారు.


## కెపిహెచ్‌బి లులూ మాల్ వద్ద ఘర్షణ

గన్‌తో వ్యక్తి హల్‌చల్ చేయడంతో ఆందోళన

మాల్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు

హైదరాబాద్,

కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని లులు మాల్‌లో ఓ వ్యక్తి గన్‌తో కనిపించడం కలకలం రేపింది. మాల్ పార్కింగ్ వద్ద రెండు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఇరువర్గాలకు నచ్చచెబుతుండగా పాతబస్తీకి చెందిన సిద్ధిఖీ అనే వ్యక్తి జేబులో గన్‌ను పోలీసులు గుర్తించారు. సిద్ధిఖీ దగ్గర గన్ కనిపించడంతో అప్రమత్తమైన పోలీసులు స్వాధీనం చేసుకుని పరిశీలించారు. కాగా గన్‌కు చెల్లుబాటయ్యే లైసెన్స్ ఉన్నట్లు తేలింది. అయితే గన్‌తో వచ్చిన వ్యక్తిని మాల్‌లోకి అనుమతించడంలో భద్రతా సిబ్బంది నిర్లక్ష్యంపై పోలీసులు సీరియస్ అయ్యారు. మాల్‌లోకి ప్రవేశించేప్పుడు సరైన తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే సదరు వ్యక్తి గన్‌తో లోపలికి రాగలిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన లులు మాల్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. మాల్ ప్రవేశ ద్వారం వద్ద భద్రతా సిబ్బంది సరైన తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే గన్‌తో సదరు వ్యక్తి లోపలికి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. సాధారణంగా మాల్స్‌లో మెటల్ డిటెక్టర్లు, బ్యాగ్ స్కానింగ్ వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాల్సి ఉంది. కానీ ఈ ఘటనలో భద్రతపరంగా నిర్లక్ష్యం జరిగింది. నేపథ్యంలో భద్రతా నిబంధనలను ఉల్లంఘించి నందుకు లులు మాల్ యాజమాన్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులు సూచించారు. ఈ ఘటన నగరంలోని ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో భద్రతా ఏర్పాట్లపై మరోసారి చర్చకు దారితీసింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని మాల్స్‌లో భద్రతా తనిఖీలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.



## బాబా అవతారంలో హంతక్ రౌడీషీటర్

హైదరాబాద్,

హత్య కేసు నుంచి తప్పించుకునేందుకు బాబా అవతారం ఎత్తిన రౌడీషీటర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మహ్మద్ జావేద్ అనే వ్యక్తి 2018లో జరిగిన మర్డర్ కేసులో నిందితుడిగా ఉన్నాడు. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తిని రౌడీషీటర్ హత్య చేశాడు. ఆపై పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నాడు. హత్యపై కేసు నమోదు చేసిన పోలీసులు.. 2020 ఆగస్టులో జావేద్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. అప్పటి నుంచి జావేద్ కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, పోలీసుల కళ్లుగప్పి సంగారెడ్డి జిల్లా చేర్యాలలో బాబా అవతారం ఎత్తాడు రౌడీ షీటర్. ఓ దర్గాలో బాబాగా రౌడీషీటర్ చలామణి అవుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో ఖైరతాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని చాకచక్యంగా జావేద్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆపై అతడికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. గాంజా సేవించినట్లు నిర్ధారించారు. మరోవైపు రౌడీషీటర్ వద్ద భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అనంతరం మహ్మద్ జావేద్‌ను సైఫాబాద్ పోలీసులకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అప్పగించారు.

## జగన్ ఇకనైనా శవరాజకీయాలు మానుకోవాలి

విశాఖపట్నం,

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. విశాఖ పర్యటనపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికైనా గొడ్డలి పార్టీ అధ్యక్షుడు శవ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. నేడు జగన్ రెడ్డి.. విశాఖపట్నానికి ఎందుకు వస్తున్నారో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఒక్క మత్స్యకారుడికి కూడా న్యాయం చేయలేదని విమర్శించారు. వారికి చట్ట ప్రకారం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. అసలు మత్స్యకారులకు జగన్ రెడ్డి ఏం చేశారో సమాధానం చెప్పాలని పల్లా అన్నారు. మత్స్యకార నిధులను కూడా జగన్ డైవర్ట్ చేశారని ఆరోపించారు. ఇప్పుడు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి ప్రమాద ఘటన గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ మత్స్యకారులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జగన్ రాజకీయాలు చేయడం కోసమే విశాఖకు వస్తున్నారని పల్లా శ్రీనివాస రావు వ్యాఖ్యానించారు.

## ఇంద్రకీలాద్రిపై పెరిగిన రద్దీ

అమ్మవారి దర్శనానికి పెరిగిని భక్తుల రాక

విజయవాడ,

ఆషాడం మొదలు కానుండడంతో బెజవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అమావాస్య మంగళవారం కూడా మంచిదన్న భావనతో అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా తరలి రావడంతో భక్తజన సందోహంతో కళకళలాడింది. తెల్లవారు ఝాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికై తరలి వచ్చారు. అమ్మవారి ప్రసాదాలను కూడా భక్తులు పెద్ద ఎత్తుననే స్వీకరించారు. దర్శనం అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరిస్తూ భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్ల నిర్వహణ, తాగునీరు, ప్రసాదాల పంపిణీ, భద్రత, వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఆషాఢ మాసంలో ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతుండటంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి దర్శనం, ప్రసాద సేవ, అన్నదానం, తలనీలాల సమర్పణతో ఆదివారం ఇంద్రకీలాద్రి భక్తి పారవశ్యంతో కళకళలాడింది. భక్తులందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తూ ఆలయం నుంచి ఆనందంగా తిరుగు ప్రయాణం అయ్యారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## మళ్లీ హర్మ్యూజ్‌పైనే దేశాల దృష్టి

**అమెరికా ఇరాన్ మధ్య మళ్లీ ప్రతీకార దాడులు చెలరేగుతుండడంతో పశ్చిమాసియా పరిస్థితి క్రమేణా క్షీణిస్తోంది. హర్మ్యూజ్ జలసంధిలోని ఓ వాణిజ్య నౌకపై ఇరాన్ దాడులు చేయడంతో ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్ దేశం అంతటా మొత్తం 140 లక్షాలపై తాము దాడులు చేశామని అమెరికా ఫెడరల్ కమాండ్ ప్రకటించింది. దీంతో రెచ్చిపోయిన టెహ్రాన్ అనేక అరబ్ దేశాలపై ప్రతీకార దాడులకు పాల్పడింది. ఈ ఉద్రిక్తతలతో హర్మ్యూజ్ జలసంధి మార్గం మళ్లీ మూతపడే ప్రమాదం ముంచుకొస్తోంది. అయితే కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ మే నెల డేటా ప్రకారం దిగుమతి చేసుకున్న చమురులో రష్యా నుంచి వచ్చిన చమురు వాటా 40 శాతానికి పైగా దాటింది. రష్యా నుంచి దిగుమతి చేసుకునే చమురుకు టన్నుకు అదనంగా 46 డాలర్ల వంతున అదనపు ధర చెల్లించవలసి వచ్చింది. దీంతో దిగుమతి విలువ 83 శాతం వరకు పెరిగింది. పరిణామం మాత్రం 2 శాతం తగ్గింది.**

రష్యా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా పశ్చిమ దేశాలు రష్యాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ చౌకగా లభించడం వల్ల భారతదేశం రష్యానుంచి ముడిచమురు దిగుమతులను కొనసాగించింది. ఈ కారణంగా భారత్‌లో ఆంక్షలకు ముందున్న స్థాయికి ముడిచమురు నిల్వలు చేరుకున్నాయి. అంతేకాకుండా గత రెండేళ్లలో ఒక దేశంనుండి ఇంత పెద్ద మొత్తంలో చమురు దిగుమతి కావడం ఇది అత్యధికం. హర్మ్యూజ్ జలసంధి ఇప్పుడు మూతపడితే మనదేశానికి తక్షణం ఎలాంటి నష్టం కలగకపోయినా, దిగ్బంధనం మళ్లీ కొన్ని నెలలపాటు కొనసాగితే తీవ్ర సమస్యలు ఎదురవుతాయి. భారత దేశానికి అవసరమైన హైడ్రోకార్బన్లు అంటే ముడిచమురు, సహజ వాయువుల్లో అత్యధిక శాతం హర్మ్యూజ్ జలసంధి మీదుగానే రవాణా అవుతుంటాయి. ఇళ్లల్లో, పరిశ్రమల్లో వినియోగించే లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్‌ఎన్‌జి), లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (వంటగ్యాస్)లో దాదాపు 90 శాతం ఈ మార్గం ద్వారానే రవాణా అవుతోంది. ఆంక్షల నుంచి తాత్కాలికంగా మినహాయింపు లభించిన సమయంలో చమురు శుద్ధి కర్మాగారాలు క్రూడ్ ఆయిల్, ఎల్‌పిజి, ఎల్‌ఎన్‌జిలను ముందుగానే నిల్వ చేసుకోవడంతో దేశానికి ఎటువంటి అత్యవసర సమస్యనైనా తట్టుకునేందుకు తక్షణ వెసులుబాటు లభించింది. అయితే ఈ జలసంధి మార్గానికి ఎక్కువ కాలం ఆటంకం కలిగితే ఈ ఏడాది మార్చి ఏప్రిల్ నెలల్లో ఎదురైన సంక్షోభం మళ్లీ ఏర్పడే ప్రమాదం ఉంది. అంతర్జాతీయ సమస్యల వల్ల లేదా రవాణాలో ఆలస్యం వల్ల భారత్‌కు రావలసిన కొన్ని గ్యాస్ ఉత్పత్తులు నిలిచిపోయాయి. కానీ భారతదేశం వేరే మార్గాల ద్వారా ఆ లోటును భర్తీ చేసుకుంది. గత మార్చి నాటి సంక్షోభం ఏర్పడకుండా భారతదేశం ఎప్పటికప్పుడు పరిణామాలను గమనిస్తోంది. ముడిచమురు, ఎల్‌పిజి, ఎల్‌ఎన్‌జి, రసాయనాల నౌకల రవాణాకు ఆటంకం కలగనీయకుండా భాగస్వామ్య దేశాలతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రపంచ ముడి చమురు వాణిజ్యంలో దాదాపు 20 శాతం (ఐదో వంతు) భారీ మొత్తంలో ద్రవీకృత సహజ వాయులు (ఎల్‌ఎన్‌జి) హర్మ్యూజ్ జలసంధి మీదుగానే జరుగుతోంది.

# జమ్మూలో బీజేపీ వర్సెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్

శ్రీనగర్ జూలై 15 (అర్జున్ సమాచారం ప్రతినిధి )



జమ్మూ కాశ్మీర్ లో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. బీజేపీ తన పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, తన ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తున్నాయని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన ప్రకటన చేశారు. "ఆపరేషన్ లోటస్" పేరుతో తమ ప్రభుత్వాన్ని అస్థిరపచాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీకి చెందిన ఓ కీలక నేత, సుప్రీంకోర్టు న్యాయవాది మా పార్టీ ఎమ్మెల్యేను రహస్యంగా కలిశారు. పార్టీ మారితే రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల నగదు, మంత్రి పదవి ఇస్తామని, జమ్మూ కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదా కల్పిస్తామని ఆశ చూపారు. కానీ మా ఎమ్మెల్యేల విశ్వాసాన్ని, నిబద్ధతను వారు కొనలేకపోయారు. రూ.100 కోట్లు ఇచ్చినా నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు అమ్ముడుపోరు. బలహీనులుగా భావించి వెనుక ద్వారం గుండా అధికారంలోకి రావాలని బీజేపీ చూస్తోంది" అని తీవ్రంగా విమర్శించారు. జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ తమపై లేనిపోని అభాండాలు మోపుతున్నారని బీజేపీ మండిపడింది. రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిస్తూ సీఎం ఒమర్ కి బీజేపీ లీగల్ నోటీసులు కూడా పంపింది. ఒమర్ అబ్దుల్లా ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు. తమపై చేసిన ఆరోపణలకు వెంటనే ఆధారాలు చూపాలని, లేకపోతే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత బీజేపీ తరఫున ఒమర్ అబ్దుల్లాకు అధికారిక లీగల్ నోటీసు పంపారు. ఆరోపణలను నిరూపించలేకపోతే లేదా బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.100 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేస్తామని నోటీసులో పేర్కొన్నారు.


# సగం మంది టీచర్లే టెట్ పాస్

హైదరాబాద్, జూలై 15, (అర్జున్ సమాచారం ప్రతినిధి )

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు విడుదలవగా.. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 43.94 శాతం మంది అభ్యర్థులు మాత్రమే అర్హత సాధించి తీవ్ర నిరాశపరిచారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్‌నికోలస్ అధికారికంగా ఈ రిజల్ట్స్‌ను విడుదల చేయగా.. పరీక్ష రాసిన 1.15 లక్షల మందిలో సగం మంది కూడా క్వాలిఫై కాలేకపోయారు. ముఖ్యంగా ప్రస్తుతం విధుల్లో ఉంటూ పరీక్ష రాసిన ఇన్-సర్వీస్‌ప్రభుత్వ ఉపాధ్యాయులలో ఏకంగా 14,814 మంది ఫెయిల్ కావడం విద్యాశాఖను దిగ్భ్రాంతికి గురిచేసింది. వీరంతా 2028 ఆగస్టు వరకు పాస్ కాకపోతే వీరి ఉద్యోగాలు పోయే అవకాశం ఉందితెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు విడుదల అయ్యాయి. ఈసారి ఫలితాల్లో అభ్యర్థులు తీవ్రంగా నిరాశపరిచారు. పరీక్ష రాసిన వారిలో సగం మంది కూడా క్వాలిఫై కాలేదు. రాష్ట్రవ్యాప్తంగామొత్తం 43.94 శాతం మంది మాత్రమే అర్హత సాధించారు. హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లో టెట్ కన్వీనర్ జి. రమేశ్, టెట్ డైరెక్టర్ రేవతిరెడ్డిలతో కలిసి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్‌నికోలస్ ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. మొత్తం 1,15,028 మంది పరీక్షకు హాజరుకాగా.. కేవలం 50,544 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారు. ముఖ్యంగా ప్రభుత్వఉపాధ్యాయులు అయితే సగం కంటే తక్కువ మంది పాస్ కావడం గమనార్హం. సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టుల కోసం నిర్వహించిన పేపర్-1 పరీక్షలో 65.29 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 36,129 మంది పరీక్ష రాయగా 23,590 మంది పాస్ అయ్యారు. అయితే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కోసం నిర్వహించిన పేపర్-2లో ఫలితాలు చాలా ఘోరంగా ఉన్నాయి. పేపర్-2లోమొత్తం 78,899 మంది పరీక్ష రాస్తే కేవలం 26,954 మంది మాత్రమే అర్హత సాధించారు. ఇందులో మ్యాథ్స్ అండ్ సైన్స్ విభాగంలో 40.76 శాతం (17,987 మంది) ఉత్తీర్ణత సాధించగా..సోషల్ స్టడీస్ విభాగంలో అత్యల్పంగా 25.79 శాతం (8,967 మంది) మంది మాత్రమే క్వాలిఫై కావడం గమనార్హం. మరోవైపు ప్రస్తుతం విధుల్లో ఉంటూ ఈ పరీక్ష రాసిన ఇన్-సర్వీస్ ప్రభుత్వఉపాధ్యాయుల ఫలితాలు మరింత ఆందోళనకరంగా ఉన్నాయి. మొత్తం 23,623 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పరీక్షకు హాజరుకాగా.. కేవలం 8,809 మంది (37.29%) మాత్రమే క్వాలిఫైఅయ్యారు. ఏకంగా 14,814 మంది ఉపాధ్యాయులు ఫెయిల్ కావడం విద్యాశాఖ వర్గాలను విస్మయానికి గురిచేసింది. గతేడాది ప్రభుత్వ టీచర్ల పాస్ పర్సంటేజ్ 50 శాతంగా ఉండగా.. ఈసారి అది37.29 శాతానికి పడిపోయింది. ఇన్-సర్వీస్ టీచర్లలో పేపర్-1లో 52.57 శాతం, పేపర్-2 మ్యాథ్స్ అండ్ సైన్స్‌లో 38.27 శాతం, సోషల్‌లో అత్యంత దారుణంగా 24.05 శాతం మందిమాత్రమే పాస్ అయ్యారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం.. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు 2028 ఆగస్టు నాటికి ఖచ్చితంగా టెట్ పరీక్ష పాస్ కావాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ డెడ్‌లైన్‌లోగా టెట్‌అక్వాలిఫై కాకపోతే వారు తమ ప్రభుత్వ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుంది. అయితే తాజా పరీక్షలో 14 వేల మందికి పైగా టీచర్లు ఫెయిల్ కావడంతో వారి ఉద్యోగ భద్రతపై తీవ్రమైన ఆందోళన నెలకొంది.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# మెదక్‌పై నల్గొండ ఘన విజయం

నురాగ్ నల్గొండ నైట్స్ గెలుపు ట్రాక్ ఎక్కింది. గత మ్యాచ్?లో ఖమ్మం చేతిలో ఓడిన నల్గొండ, తాజాగా మెదక్?ను చిత్తు చేసింది. ఉప్పల్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్?లో మెదక్?పై నల్గొండ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మెదక్ నిర్దేశించిన 181 పరుగుల టార్గెట్?ను నల్గొండ 16.3 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ గౌరవ్ రెడ్డి (101 నాటౌట్) సెంచరీతో ఆకట్టుకున్నాడు. జశ్వంత్ మోతె (34 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. మెదక్ బౌలర్లలో అర్జున్, మధుకర్ చెరో 1 వికెట్ పడగొట్టారు. ఓ మోస్తారు ఛేదనను నల్గొండ ఘనంగానే ఆరంభించింది. గౌరవ్ రెడ్డి తొలి నుంచే దూకుడుగా ఆడడంతో పవర్ ప్లేలోనే భారీగా పరుగులు వచ్చాయి. జస్వంత్ కూడా ఆకట్టుకున్నాడు ఈ ఇద్దరు తొలి వికెట్?కు 40 బంతుల్లోనే 83 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 6.4 ఓవర్ వద్ద జస్వంత్ ఔట్ అయ్యాడు. అయినా గౌరవ్ జోరు తగ్గలేదు. బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వన్? డౌన్?లో వచ్చిన నితీశ్ (21) స్వల్ప స్కోరుకే మధుకర్ బౌలింగ్?లో 12.2 వద్ద ఔటయ్యాడు. కానీ అప్పటికే నల్గొండ గెలుపు ఖాయమైంది. చివర్లో సెంచరీతోపాటు గౌరవ్ మ్యాచ్?ను కూడా ముగించాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన మెదక్ ఫాల్కన్స్? 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. విక్రమ్ నాయక్ (48 పరుగులు నాటౌట్), వరుణ్ ఎర్రమ్ (44 పరుగులు) రాణించారు. శ్రుంజిత్ రెడ్డి (30 పరుగులు), తెలుకుపల్లి రవితేజ (33 పరుగులు) ఫర్వాలేదనిపించారు. నల్గొండ బౌలర్లలో ఇయాన్ సతాని, చింతల రక్షన్ రెడ్డి, అనికేత్ రెడ్డి తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో మెదక్ టీజీ 20 లీగ్ ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది! ఇప్పటిదాకా ఆరు మ్యాచ్?లు ఆడిన ఆ జట్టు కేవలం ఒకే దాంట్లో నెగ్గింది. మిగిలిన ఐదు మ్యాచ్?ల్లోనూ ఓడిపోయి పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. మరోవైపు, నల్గొండ నాలుగో విజయంతో రెండో స్థానంలోకి దూసుకెళ్లింది. ఇప్పటిదాకా ఆరు మ్యాచ్?లు ఆడిన నల్గొండ రెండు ఓటములు, నాలుగు విజయాలు 8 పాయింట్లతో ప్లేఆఫ్స్?కు దగ్గరైంది. ఇక ఆడిన ఐదు మ్యాచ్?ల్లోనూ నెగ్గిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ 10 పాయింట్లతో టాప్?లో ఉంది.

# సంజూ శాంసన్ తీవ్రమైన ఒత్తిడి




ఇండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ప్రెజెంట్ కెరీర్ లోనే మోస్ట్ డిఫికల్ట్ ఫేజ్ ను ఫేస్ చేస్తున్నాడు. టీమిండియా మేనేజ్‌మెంట్ అతనిపై నమ్మకం ఉంచినప్పటికీ, బయట నుంచి వస్తున్న విమర్శలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. లాస్ట్ మూడు ఇన్నింగ్స్‌లలో 5, 0, 1 రన్స్ మాత్రమే చేసి దారుణంగా ఫెయిల్ అవ్వడం శాంసన్ పొజిషన్ ను రిస్క్ లో పడేసింది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్ లతో పాటు ఇంగ్లాండ్‌తో జరిగిన ఫస్ట్ టీ20 మ్యాచ్ లోనూ అతను పూర్తిగా నిరాశపరిచాడు. ఇదే టైమ్‌లో 15 ఏళ్ల బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ ప్లేయింగ్ ఎలెవన్ లో ఛాన్స్ కోసం వెయిట్ చేస్తుండటంతో శాంసన్ పై ప్రెజర్ నెక్స్ట్ లెవెల్ కు చేరింది. ఈ నేపథ్యంలో ఇండియా మాజీ లు సంజూ శాంసన్ బ్యాటింగ్ లో ఉన్న ఒక మేజర్ టెక్నికల్ లోపాన్ని ఎక్స్ పోజ్ చేశారు. సంజూ శాంసన్ ను అవుట్ చేయడానికి బౌలర్లు ఎలాంటి ప్లాన్ ఫాలో అవుతున్నారో నిపుణులు క్లియర్ గా ఎక్స్ ప్లెయిన్ చేస్తున్నారు. సంజూ బ్యాటింగ్ చేసేటప్పుడు అతని బ్యాట్ ఫేస్ కంప్లీట్‌గా క్లోజ్ అయి ఉంటుందని, అందుకే బౌలర్లు బాల్ ను ఆఫ్ స్టంప్ కు వెలుపల వేయడానికి ట్రై చేస్తున్నారని అంటున్నారు. క్లోజ్డ్ బ్యాట్ ఫేస్ తో ఉన్నప్పుడు అతను ఆఫ్ సైడ్ షాట్లు ఆడటానికి ప్రయత్నించినప్పుడు బ్యాట్ ఫేస్ ఒక్కసారిగా ఓపెన్ అవుతుందని, ఈ టెక్నికల్ ఫ్లా వల్లే అతను వికెట్లు పారేసుకుంటున్నాడని మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ స్పష్టం చేశాడు. ఐర్లాండ్ తో జరిగిన ఫస్ట్ మ్యాచ్ లో బాల్ ను ఆన్ ది అప్ ఆడబోయి ఇన్‌సైడ్ ఎడ్జ్ తో క్లీన్ బౌల్డ్ అయ్యాడని, ఇంగ్లాండ్ పై జరిగిన మ్యాచ్ లోనూ ఆఫ్ స్టంప్ అవతలి బాల్ ను అనవసరంగా కెలుక్కుని థర్డ్ మ్యాన్ లో క్యాచ్ ఇచ్చాడని పఠాన్ విశ్లేషించాడు. మరో ఎండ్ లో బిహార్ కు చెందిన 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఇంటర్నేషనల్ డెబ్యూ కోసం క్రికెట్ లోకమంతా ఈగర్‌గా వెయిట్ చేస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన వైభవ్, ఏకంగా 237.30 మైండ్ బ్లోయింగ్ స్ట్రైక్ రేట్‌తో 776 రన్స్ స్కోర్ చేసి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును సొంతం చేసుకున్నాడు. ఐర్లాండ్ టూర్ లో ఇండియా 0-2 తో ఘోరంగా ఓడినప్పుడు అతనికి ఒక్క ఛాన్స్ కూడా ఇవ్వకపోవడంపై ఫ్యాన్స్ ఫుల్ ఫైర్ లో ఉన్నారు. ప్రెజెంట్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఫైవ్-మ్యాచ్ టీ20 సిరీస్ లోనైనా అతనికి డెబ్యూ క్యాప్ దక్కుతుందని అందరూ ఆశిస్తున్నారు. మాజీ క్రికెటర్ సబా కరీం మాట్లాడుతూ.. ఐపీఎల్ హిస్టరీలోనే విరాట్ కోహ్లీ ఒక సీజన్ లో భారీగా రన్స్ కొట్టిన రికార్డ్ తర్వాత, మళ్లీ ఆ రేంజ్ లో ఇంపాక్ట్ చూపించిన ఏకైక సీజన్ వైభవ్ సూర్యవంశీదేనని కొనియాడాడు. యంగ్ స్టార్ వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఎబిలిటీ పై సబా కరీం నెక్స్ట్ లెవెల్ కాన్ఫిడెన్స్ చూపించాడు. వరల్డ్ క్లాస్ బౌలర్లను సైతం డొమెస్టిక్ కండిషన్స్ లో వైభవ్ ఊచకోత కోశాడని, కేవలం ఇండియన్ ఫ్యాన్స్ మాత్రమే కాదు వరల్డ్ వైడ్ గా ఉన్న క్రికెట్ లవర్స్ అందరూ అతని విధ్వంసకర బ్యాటింగ్ ను ఇంటర్నేషనల్ లెవెల్ లో చూడటానికి ఆత్రుతగా ఉన్నారని చెప్పాడు. "ఈ యంగ్ లాడ్ పై నాకు చాలా హై హోప్స్ ఉన్నాయి. చాలా త్వరలోనే వైభవ్ ఇండియా తరఫున టెస్ట్, వన్డే, టీ20 లాంటి ఆల్ త్రీ ఫార్మాట్లలో కీ ప్లేయర్ గా మారబోతున్నాడు, ఇందులో ఎలాంటి డౌట్ లేదు" అని సబా కరీం స్పష్టం చేశాడు. సంజూ శాంసన్ తన తప్పులను సరిదిద్దుకోకపోతే ఇంగ్లాండ్ సిరీస్ లోనే అతని ప్లేస్ లో వైభవ్ ఓపెనర్‌గా రావడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15:



డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన 11 మందిని గోదావరిఖనిలోని రెండో అదనపు న్యాయమూర్తి శ్రీనిజ కోహిర్కర్ ఎదుట హాజరుపర్చగా, తొమ్మిది మందికి మొత్తం రూ.15,500 జరిమానా విధించారు. మరో ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు తెలిపారు. జైలు శిక్ష పడిన వారిలో ఒక ఆటో డ్రైవర్‌కు ఒక రోజు, మరో ఆటో డ్రైవర్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించగా, వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే రాంగ్ రూట్‌లో ప్రయాణించకూడదని, అతివేగంగా వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# ఈరోజు టీజీఎస్ఆర్టిసి కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ .పి.సోలమన్.



(అర్జున్ సమాచారం ప్రతినిధి )జులై 15

జగిత్యాల డిపో ను సందర్శించినారు. ఈ సందర్భంగా డిపోలోని వివిధ విభాగాల యొక్క పనితీరును సమీక్షించి డిపో యొక్క ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి మరియు ప్రయాణికులకు సౌకర్యాలను మరింత పెంచడానికి తగు సూచనలు చేసినారు .డిపో నందు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ యొక్క లక్ష్యాలు మరియు ఆశయాలను సాధించడానికి పాటించవలసిన పంచ సూత్రాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సెక్రటరీ గారు శ్రీ యుగంధర్ రెడ్డి సార్ గారు, కరీంనగర్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ శ్రీ భూపతి రెడ్డి గారు , డిపో మేనేజర్ శ్రీ రమేష్ గారు మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయ సిబ్బంది ,జగిత్యాల డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పై జరిగిన గ్యాంగ్ రేప్ కేసులో 5 గురుకి జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ 20,000/- జరిమాన.


అర్జున్ సమాచారం జులై 15జగిత్యాల ప్రతినిధి ::

– – మైనర్ బాలికకు 12,00,000/– (12 లక్షల) రూపాయలు పరిహారం....

– – – కీలక తీర్పును వెలువరించిన శ్రీమతి రత్న పద్మావతి

మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి:జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్...

మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలిక ను 2020 అక్టోబర్ లో నిందితులు ఞ1:లోకిని రాజేష్, వయస్సు 22 సంవత్సరాలు, ఞ2: దారంగుల సాయి కుమార్ వయస్సు 21 సంవత్సరాలు, ఞ3: మొగిలిపాక అనిల్ కుమార్, వయస్సు 19 సంవత్సరాలు, ఞ4: కుంచెపు శివ వయస్సు 19 సంవత్సరాలు, ఞ5: కుంచెపు వెంకటేష్, వయస్సు 22 సంవత్సరాలు అనే 5 గురు వ్యక్తులు గ్యాంగ్ రేప్ చేసిన ఘటనలో నిందితులపై ఐపీసి చట్టం కింద మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ సదాకర్ కేసు నమోదు చేయగా డిఎస్పి లు గౌస్ బాబా, రవీంధ్ర రెడ్డి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి, నిందితుల పై పటిష్టమైన ఆధారాలతో ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టారు. కేసులోని ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి గారు 5 గురు నిందితులను దోషులుగా తేల్చి అందరికీ జీవిత జీవిత ఖైదు తో పాటు , ఒక్కరికీ రూ 20,000/– జరిమానా , మైనర్ బాలికకు 12,00,000(12 లక్షల)/– రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ... మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మహిళలు మరియు విద్యార్థినులు తమపై జరిగే వేధింపులు, అన్యాయాల గురించి నిర్భయంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.




# మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ మోదీ ప్రభుత్వ ఘనతే

## కాంగ్రెస్ డ్రామాలు హాస్యాస్పదమన్న బీజేపీ



వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు సంబంధించిన సుదీర్ఘ నిరీక్షణకు కేవలం నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న దృఢ సంకల్పం వల్లే మోక్షం లభించిందని భారతీయ జనతా పార్టీ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కీలక విషయాలను వెల్లడించారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడం, ఆలస్యం చేయడం, పక్కదారి పట్టించడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ, దశాబ్దాలుగా మామునూరు విమానాశ్రయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి మూలన పడేసిందని విమర్శించారు. గతంలోని కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ ప్రభుత్వాలు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో, విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయడంలో ఘోరంగా విఫలమై, ఈ ప్రాజెక్టును మరింత ఆలస్యం చేశాయని ఆరోపించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మాత్రమే ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి నిరంతరం కృషి చేసిందని, అవసరమైన అన్ని రకాల అనుమతులను మంజూరు చేస్తూ వరంగల్ విమానాశ్రయాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడానికి కాంక్రీట్ చర్యలు తీసుకుందని వివరించారు. యూపీఏ హయాంలో కానీ, ఆ తర్వాత కానీ ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వని ప్రస్తుత ముఖ్యమంత్రి, ఇప్పుడు ఈ ప్రాజెక్టు క్రెడిట్ అంతా తమదేనని చెప్పుకోవడం అత్యంత హాస్యాస్పదమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చేస్తున్న ఈ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిబద్ధత వల్లే మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ సాధ్యమైందనే నిజం తెలంగాణ ప్రజలందరికీ బాగా తెలుసని స్పష్టం చేశారు.

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ మరియు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో దేశ ఆర్థిక వ్యవస్థను, మౌలిక వసతుల రంగాన్ని మరింత బలోపేతం చేసేలా మొత్తం ఏడు అత్యంత కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దేశంలో సాంకేతిక రంగాన్ని అగ్రపథాన నిలిపేందుకు, అలాగే రవాణా వ్యవస్థను ఆధునీకరించేందుకు ఈ నిర్ణయాలు ఎంతో దోహదపడనున్నాయి.మొదటి రెండు నిర్ణయాల ద్వారా వారణాసిలో సరికొత్త పద్ధతిలో అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు కల్పించేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వరుణ నది ఒడ్డున ర్యాంప్లు, లూప్లతో కూడిన నలభై మూడు కిలోమీటర్లకు పైగా పొడవైన ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. జాతీయ రహదారి ముప్పై ఒకటిని వారణాసి రింగ్ రోడ్‌తో అనుసంధానించే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద దాదాపు పది వేల తొమ్మిది వందల తొంభై ఎనిమిది కోట్ల రూపాయల భారీ వ్యయంతో చేపట్టనున్నారు. సాంకేతిక రంగంలో దేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు తీసుకున్న మరో మూడు నిర్ణయాలలో భాగంగా, దేశీయంగా చిప్ల తయారీని ప్రోత్సహించే 'ఇండియా సెమికాన్ మిషన్' రెండో విడతకు కేబినెట్ ఏకంగా ఒక లక్షా ఇరవై ఏడు వేల కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దీనితో పాటు దేశాన్ని మొబైల్ ఉత్పత్తి కేంద్రంగా మార్చే లక్ష్యంతో, మొబైల్ ఫోన్ ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ రెండో విడత కోసం అరవై రెండు వేల ఐదు వందల కోట్ల రూపాయల కేటాయింపునకు ఆమోదం తెలిపారు. అలాగే ఎరువుల కొరతను అధిగమించి, యూరియా ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించేందుకు నూతన నేషనల్ ఇన్వెస్ట్మెంట్ పాలసీ ఫర్ యూరియాకు ఆమోదముద్ర వేశారు.దేశవ్యాప్తంగా రైలు ప్రయాణాన్ని మరింత వేగవంతం చేసేందుకు మరియు సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు కేబినెట్ ఆఖరి రెండు నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా పలు ప్రధాన మార్గాల్లో రైల్వే ట్రాక్ డబ్లింగ్, నాలుగో రైల్వే లైన్ నిర్మాణ పనులను భారీ ఎత్తున చేపట్టేందుకు ప్రతిపాదనలను ఆమోదించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయాల వల్ల దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం సరికొత్త పుంతలు తొక్కడమే కాకుండా, మౌలిక వసతుల కల్పన, రైల్వేల ఆధునికీకరణతో పాటు సెమీ కండక్టర్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధించి, లక్షలాది మంది యువతకు నూతన ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.గంగానది వెంట ఆరులేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 14,448 కోట్ల రూపాయలు కేటాయించింది. మొబైల్ ఫోన్ తయారీ పథకం కోసం 62,500 కోట్ల రూపాయలు కేటాయింపునకు పచ్చజెండాఊపింది.పారాదీప్–హరిదాస్పూర్ రైల్వే లైన్ డబ్బింగ్ కోసం 2,542 కోట్ల రూపాయలు కేటాయింపు చేసింది. దంగోపోసి– రాజ్ కర్ సావన్ మధ్య నాలుగవ రైల్వే లైన్ నిర్మాణానికి 1,365 కోట్ల రూపాయలు కేటాయింపునకు ఆమోదం తెలిపింది.

# కోటి ఆశలతో వెలుగొందుతున్న శ్రామిక లోకం

## హైదరాబాద్‌లో ముగిసిన బ్రిక్స్ కార్మిక ఉపాధి మంత్రుల చారిత్రాత్మక సదస్సు!




భారతదేశ అధ్యక్షతన హైదరాబాద్ నగరంలో రెండు రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పన్నెండవ బ్రిక్స్ కార్మిక, ఉపాధి మంత్రుల సదస్సు విజయవంతంగా ముగిసింది. 'బిల్డింగ్ ఫర్ రెసిలెన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టైనబిలిటీ' అనే ప్రధాన శీర్షికతో సాగిన ఈ సదస్సుకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అధ్యక్షత వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో 'మానవత్వమే ముందు' అనే మానవీయ దృక్పథంతో ఈ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, దేశంలోని ఇరవై తొమ్మిది పాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు ఆధునిక లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని వివరించారు. అలాగే ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా దేశంలోని ముప్పై ఒక్క కోటికి పైగా అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ వేదికపై భారతదేశం సాధించిన మరో అద్భుత విజయం ఏమిటంటే, భారత్ ప్రతిపాదించిన 'బ్రిక్స్ కనెక్ట్' ఉమ్మడి వేదికకు సభ్య దేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. సాంకేతిక సహకారం, నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్ మరియు నైపుణ్యాభివృద్ధికి ఈ వేదిక ఒక అద్భుతమైన వారధిగా ఉపయోగపడనుంది. ఇదే సదస్సులో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) డైరెక్టర్ జనరల్ ప్రత్యేకంగా స్పందిస్తూ, భారతదేశంలో సామాజిక భద్రతా పథకాలు ఏకంగా వంద కోట్ల మంది ప్రజలకు అందుతుండటం విశేషమని, ఈ వ్యవస్థ ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయమని ప్రశంసించారు.సదస్సు ముగింపు రోజున సభ్య దేశాలు ఉమ్మడిగా 'బ్రిక్స్ లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ మినిస్టర్స్ డిక్లరేషన్'ను ఆమోదించాయి. మారుతున్న సాంకేతిక యుగంలో కార్మికులకు సామాజిక రక్షణ కల్పించడం, ఉపాధి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ కార్మికుల హక్కులను రక్షించడం, డిజిటల్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం వంటి నాలుగు ప్రధాన ప్రాధాన్యతలపై ఈ డిక్లరేషన్ దృష్టి సారించింది. బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, ఇరాన్, యూఏఈ, ఈజిప్ట్, ఇథియోపియా మరియు ఇండోనేషియా వంటి సభ్య దేశాల ప్రతినిధులు తమ దేశాల్లోని ఉత్తమ పద్ధతులను పంచుకుంటూ ఈ సదస్సును విజయవంతం చేశారు. చివరగా ప్రతి కార్మికుడికి సమాన అవకాశాలు, భద్రత కల్పిస్తూ సమగ్రమైన అభివృద్ధిని సాధించడమే బ్రిక్స్ కూటమి ఏకైక లక్ష్యమని కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ స్పష్టం చేశారు.

# కేటీఆర్ ఉద్యోగాలు పెంచితే.. కాంగ్రెస్ ఉద్యోగాలను మింగేస్తుంది: ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

హైదరాబాద్ అనగానే ఒకప్పుడు చార్మినార్ గుర్తొచ్చేదని, కానీ నేడు ఐటీ, ఫార్మా పరిశ్రమల వల్ల ప్రపంచవ్యాప్తంగా నగరానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేగంగా పురోగమించిన హైదరాబాద్ నగరం, నేడు రేవంత్ రెడ్డి పాలనలో పూర్తిగా దిగజారిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు వేల పద్నాలుగులో కేవలం యాభై వేల కోట్ల రూపాయలుగా ఉన్న ఐటీ ఎగుమతులను రెండు వేల ఇరవై మూడు నాటికి రెండు లక్షల కోట్ల రూపాయలు దాటించిన ఘనత కేటీఆర్‌దేనని స్పష్టం చేశారు. కేటీఆర్ శ్రమతో ఐటీ ఉద్యోగాల సంఖ్య మూడు లక్షల నుండి తొమ్మిది లక్షలకు పెరిగిందని, కానీ నేటి రేవంత్ పాలనలో ఐటీ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయిందని మండి పడ్డారు. దాదాపు పదిహేను వేల నుండి ఇరవై వేల మందికి ఉద్యోగాలు కల్పించే ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ హైదరాబాద్‌ను వదిలి విశాఖపట్నానికి తరలిపోవడం బాధాకర మన్నారు. గతంలో కాగ్నిజెంట్ సంస్థ హైదరాబాద్‌లో రెండు చోట్ల విస్తరించేందుకు ఒప్పందాలు చేసుకున్నా, నేడు పక్క రాష్ట్రానికి తరలిపోతుంటే ఇక్కడి ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. ఏపీ మంత్రి లోకేష్ దగ్గర ఉన్న మంత్రదండం ఏమిటని, రేవంత్ రెడ్డి వద్ద లేనిది ఏమిటని ప్రశ్నించారు. ఐటీ ఉద్యోగాలు తగ్గాయని స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలోనే అంగీకరించారని గుర్తు చేశారు.గతంలో కేటీఆర్ హయాంలో సగటున ఏడాదికి అరవై వేల ఉద్యోగాలు పెరిగితే, నేడు రేవంత్ హయాంలో ఇప్పటికే లక్షా ఇరవై వేల మంది ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరిస్థితి కుడిదిలో పడ్డ ఎలుకలా తయారైందని, మాట్లాడితే పదవి పోతుందనే భయంతో ఆయన మౌనంగా ఉన్నారని ఎద్దేవా చేశారు.ప్రస్తుతం తెలంగాణలో జరుగుతోంది 'తెలంగాణ రైసింగ్' కాదని, కేవలం రేవంత్ రెడ్డి మరియు ఆయన కుటుంబ సభ్యుల అభివృద్ధి మాత్రమేనని విమర్శించారు. రియల్ ఎస్టేట్ దందాలతో రేవంత్ రెడ్డి భారీగా సంపాదించుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు ముఖ్యమంత్రా లేక పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రికి బంటులా పనిచేస్తున్నారా అని ఘాటుగా ప్రశ్నించారు. దావోస్ పర్యటన ద్వారా భారీగా పెట్టుబడులు తెచ్చామని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, ఆ పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్డెక్కితే వారిపై లాఠీలతో అరాచకంగా దాడులు చేయిస్తున్నారని, ఇటువంటి హిట్లర్ పాలనతో రాష్ట్రానికి పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో టీఎస్–ఐపాస్ ద్వారా ప్రైవేటు రంగంలో పద్దెనిమిది లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి వ్యక్తిగత కక్షల కారణంగా గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా రైతులను ట్యాంకర్ల బాట పట్టించారని, ఇప్పటికైనా ఇటువంటి ప్రజావ్యతిరేక పాలనను వీడకపోతే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ నేతలు ముఖీబ్ చాందా, నిఖిల్ ఐనేని, లక్ష్మి నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి. అర్జున్ సమాచారం ప్రతినిధి, జూలై 15

జిల్లాలో చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. బుధవారం మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భూ రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి సర్వే నంబర్‌ను వరుస క్రమంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి



పరిశీలన నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా భూ రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నిట్టూరు గ్రామంలోని పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు తప్పనిసరిగా అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై మంచి అవగాహన కల్పించాలని, విద్యా ప్రణాళిక ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రీ-ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవగలిగే స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బోధన అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లలో ఎల్లప్పుడూ నీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఏడీ సోమేశ్వర్, జడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యా యులు లక్ష్మయ్య, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ కూతురును అడ్డుకున్న కాపు నేతలు

హైదరాబాద్(అర్జున్ సమాచారం, ప్రతినిధి. 7 జులై )

కాపు నేత ముద్రగడ పద్మనాభం తో కూతురు క్రాంతి విభేదించిన సంగతి తెలిసిందే. గతంలో జరిగిన పవన్ కల్యాణ్ తుని సభలో క్రాంతి పాల్గొన్నారు. పవన్ కు ఆమెమద్దతు తెలపడంతో తండ్రీకూతుళ్ల బంధం విడిపడింది. – కాపుల నాయకుడు పవన్ అని క్రాంతి చెప్పగా తాను చనిపోయినా కూతురు రావడానికి వీల్లేదన్న ముద్రగడ అన్నారు. మంగళవారం ముద్రగడ మృతి చెందడంతో అక్కడికి అయినా క్రాంతి రావడంతో తల్లి, అభిమానులు అడ్డుకున్నారు.

## మెదక్లో కల్తీ పాల ముఠా గుట్టురట్టు

మెదక్. ప్రతినిధి (అర్జున్ సమాచారం )జులై.7

నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో కృత్రిమ పాలు తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించారు. కల్తీ పాలు తయారు చేస్తుండగా నిందితులను పట్టుకున్నారు. 150 లీటర్ల కల్తీ పాలు, మిల్క్ పౌడర్, తయారీ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హౌస్ అరెస్ట్

నిజామబాద్. ప్రతినిధి. (అర్జున్ సమాచారం. జులై. 7)

మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తలపెట్టిన నిరాహార దీక్షను పోలీసులు అడ్డుకున్ఆరు. ఈ నేపథ్యంలో అయనను హౌస్ అరెస్టు చేసారు. నియోజకవర్గంలో ఉదయం నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఎక్కడికక్కడ గృహనిర్బంధాలతో పాటు అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. భీంగల్ మున్సిపాలిటీ అభివృద్ధితో పాటు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, ఆర్టీసీ డిపో పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా నిరాహార దీక్ష చేయాలని ప్రశాంత్ రెడ్డి నిర్ణయించారు.

## మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చౌర్ పల్లి ఉప సర్పంచ్ ఆత్రం నిలకాంత్ వార్డ్ సభ్యులు

కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

కొమురం భీమ్, అర్జున్ సమాచారం ప్రతినిధి. జూలై 15.



లింగపూర్ మండలం లింగపూర్ బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

లింగపూర్ మండలం చౌరపల్లి గ్రామపంచాయతీ లో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు అనంతరం ఉప సర్పంచ్ నిలకాంట్ మాట్లాడుతూ మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభిరుద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరాం అని అన్నారు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభిరుద్ధి లక్ష్యాలపై విశ్వాసంతో పార్టీలో చేరినట్లు తెల్పారు గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం తెల్పారు ఈ కార్యక్రమంలో సభ్యులు ఆత్రం మనిక్ రావు చత్రు పంద్రా నగేష్ మడవి రాంశావ్ జైవంత్ రావు విశ్వనాథ్ చిరంజీవి తదితరులు ఉన్నారు.

## అయ్యగారి చెరువు మట్టి అక్రమ తరలింపుపై చర్యలు తీసుకోవాలి


### అక్రమ వెంచర్లలో డంప్ చేసిన మట్టిని స్వాధీనం చేసుకుని పేద రైతులకు అందించాలని డిమాండ్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15

మంథని పట్టణంలోని అయ్యగారి చెరువు సుందరీకరణ పనుల సందర్భంగా వెలికితీసిన మట్టిని అక్రమంగా వెంచర్లు, ఇటుక బట్టీలకు తరలిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ చెరువు నుంచి జేసీబీల సహాయంతో వందలాది ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తూ సంబంధిత కాంట్రాక్టర్లు లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సామాన్య రైతులు తమ వ్యవసాయ భూములకు మట్టి కావాలని పలుమార్లు దరఖాస్తు చేసినప్పటికీ అనుమతులు ఇవ్వలేదని, అదే సమయంలో భారీ ఎత్తున మట్టిని అక్రమంగా



వెంచర్లకు తరలించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూముల పేరుతో అక్రమ వెంచర్లలో డంప్ చేసిన మట్టి కుప్పలను అధికారులు వెంటనే స్వాధీనం చేసుకుని, ఆ మట్టిని పేద రైతుల పొలాలకు ఉచితంగా తరలించి అందించాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ మట్టి తరలింపుపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని బూడిద గణేష్, గొర్రెంకల సురేష్ కోరారు.



## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### గుండారం గ్రామంలో అట్టిసీసీ రోడ్డు పనులకు శ్రీకారం



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు పిలుపునిచ్చారు. బుధవారం కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరో వార్డులో ఉపాధి హామీ పథకం కింద రూ. 5 లక్షలతో చేపట్టనున్న అట్టిసీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆకుల శంకర్ ఇంటి నుంచి మత్స్య స్వామి ఇంటి వరకు నిర్మించనున్న ఈ రోడ్డు పనులకు సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబిలి రాజేందర్, వార్డు సభ్యులు పిడుగు సది, గాదెలత, వడ్లకొండ వసంత, గరిగంటి కృష్ణ, గరిగంటి పద్మ, గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, కారోబార్ రాచకొండ భీమరాజు, నాయకులు వడ్లకొండ శంకర్, ఆంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పతకాలతో కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు గుర్తింపు

### క్రీడాకారిణి కూరపాటి శ్రీలతకు ఘన సన్మానం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15

పోలీస్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు గర్వకారణమని కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్ కూరపాటి శ్రీలతను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గతంలో హర్యానా రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ




స్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో శ్రీలత పతకాలు సాధించి ప్రతిభ చాటారని తెలిపారు. ఇటీవల మల్కాజ్గిరిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో మూడు పతకాలు గెలుచుకుని మరోసారి తన సత్తా నిరూపించారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించి కాళేశ్వరం జోన్, రామగుండం పోలీస్ కమిషనరేట్‌తో పాటు కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు మరింత పేరు తీసుకురావాలని ఎస్సై ఆకాంక్షించారు.

## అనారోగ్య బాధితుడికి రూ.2.50 లక్షల వైద్య సహాయం

### చిట్యాల రాజ పోచయ్యకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్‌వోసీ మంజూరు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15

మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన చిట్యాల రాజ పోచయ్యకు అనారోగ్య చికిత్స కోసం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 2.50 లక్షల విలువైన ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. చిట్యాల రాజ పోచయ్య ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చుల కోసం సహాయం కోరగా, మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. అనంతరం మంత్రి శిబిర కార్యాలయంలో ఆసుపత్రి సహాయకులు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సహాయం అందించి అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు చిట్యాల రాజ పోచయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## పన్నూర్‌లో ఘనంగా శ్రీ మడేలయ్య స్వామి బోనాల మహోత్సవం

### వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ చిందం మహేష్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో రజకుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ మడేలయ్య స్వామి బోనాల మహోత్సవాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని ప్రతి గడప నుంచి మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ పురవీధుల గుండా ఊరేగింపుగా గ్రామ శివారులోని శ్రీ మడేలయ్య స్వామి ఆలయానికి చేరుకొని నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ రజకుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ మడేలయ్య స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని, రైతులకు అనుకూలంగా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షిస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బండి ముండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాయమల్లు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బండి రంజిత్ కుమార్, రజక సంఘ సభ్యులు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## యువత లక్ష్యసాధనకు నిరంతర సాధన అవసరం. .ప్రిన్సిపల్ బి. విష్ణువర్ధన్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15:

యువకుల్లో నిరుద్యోగ భయం కంటే లక్ష్యసాధనపై తపన ఉండాలని, నిరంతర సాధనతో ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చుని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ బి. విష్ణువర్ధన్ అన్నారు. ఎక్సలెంట్ భారత్ కార్యక్రమంలో భాగంగా మై భారత్, వివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత చిన్న వయస్సు నుంచే ఫిట్‌నెస్, క్రమశిక్షణ అలవర్చుకోవాలని, వయస్సు దాటిన తర్వాత ఆరోగ్యాన్ని డబ్బుతో కొనుగోలు చేయలేమని అన్నారు. ఇతరులతో పోల్చుకోకుండా ప్రతి ఒక్కరూ తమ లక్ష్యంపై దృష్టి పెట్టి నిత్య సాధన చేయాలని సూచించారు. అనవసర విషయాలకు దూరంగా ఉండి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రభుత్వాలు యువత కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి కళాశాలల్లో క్రీడా మైదానాలు, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవితంలో ఎదగాలంటే కష్టపడి పనిచేయడం, ఇతరులపై




ఆధారపడకుండా స్వయం కృషితో ముందుకు సాగడం అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా వివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాలను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. యువజన సంఘాలు లేని ప్రాంతాల్లో కొత్త సంఘాలను ఏర్పాటు చేసి జిల్లాలోని వివిధ ప్రాంతాలతో అనుసంధానం చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పింగిరి కృష్ణారెడ్డి, జి. సునీల్ కుమార్, సతీష్, యువజన సంఘాల నాయకులు ముఖేష్, ఇర్ఫాన్, శేఖర్, సాగర్, లక్ష్మణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA

**Top 10 Non-English Movies overview**
Global | 7/6/26 - 7/12/26

| Ranking | | Weeks | Views |
|---|---|---|---|
| 01 | Nothing to Lose | 1 | 65,00,000 |
| 02 | Ikka | 1 | 44,00,000 |
| 03 | Wonderful Nightmare | 1 | 22,00,000 |
| 04 | Daadi Ki Shaadi | 2 | 21,00,000 |
| 05 | Peddi | 1 | 19,00,000 |
| 06 | Pati Patni Aur Woh Do | 1 | 18,00,000 |
| 07 | The Marked Woman | 6 | 13,00,000 |
| 08 | Blast | 3 | 11,00,000 |
| 09 | Colors Of Evil: Black | 5 | 10,00,000 |
| 10 | Husbands in Action | 4 | 9,00,000 |



## ఓటీటీలో 'పెద్ది'కి షాక్.. రూ.400 కోట్ల బ్లాక్‌బస్టర్‌కు నెట్‌ఫ్లిక్స్‌లో నిరాశాజనక ఆరంభం!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' థియేటర్లలో సంచలన విజయం సాధించి ప్రపంచవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాబట్టిన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న ఈ చిత్రం ఓటీటీలో కూడా అదే స్థాయి ప్రభంజనం సృష్టిస్తుందని అభిమానులు భావించారు. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తర్వాత ఈ సినిమాకు ఊహించని షాక్ ఎదురైంది. జూలై 9న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ ప్రారంభమైన 'పెద్ది'.. తొలి నాలుగు రోజుల్లో (జూలై 6-12 వీక్లీ డేటా ప్రకారం) కేవలం 1.9 మిలియన్ వ్యూస్ మాత్రమే నమోదు చేసింది. దీంతో నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ టాప్-10 నాన్-ఇంగ్లిష్ మూవీస్ జాబితాలో ఐదో స్థానానికి పరిమితమైంది. భారీ బడ్జెట్, భారీ అంచనాలతో వచ్చిన సినిమాకు ఇది ఆశించిన స్థాయి ప్రారంభం కాదని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




## 'జన నాయగన్'కు సెన్సార్ గ్రీన్ సిగ్నల్..

### 7 నెలల వివాదానికి ముగింపు, రిలీజ్‌కు మార్గం సుగమం

నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'జన నాయగన్' ఎట్టకేలకు సెన్సార్ అడ్డంకులను అధిగమించింది. గత కొన్ని నెలలుగా సెన్సార్ ప్రక్రియలో ఎదురైన వివాదాలు, అభ్యంతరాలు, రివైజింగ్ కమిటీ పరిశీలనల అనంతరం చిత్రానికి తుది క్లియరెన్స్ లభించింది. దీంతో దాదాపు ఏడు నెలలుగా కొనసాగుతున్న సెన్సార్ వివాదానికి ముగింపు పలికినట్టైంది. గత వారం చిత్రానికి 'యూ' సర్టిఫికేట్ లభించినప్పటికీ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) సూచించిన కొన్ని మార్పులను చిత్రబృందం అమలు చేసింది. అనంతరం మళ్లీ పరిశీలించిన బోర్డు తాజా సవరణలతో కొత్త సర్టిఫికేట్‌ను జారీ చేసింది. ఈ మార్పుల కారణంగా చిత్రంలో అదనంగా 41 సెకన్ల ఫుటేజ్ చేర్చారు. దీంతో సినిమా ఫైనల్ రన్‌టైమ్ 3 గంటల 3 నిమిషాల 52 సెకన్లుగా ఖరారైంది. 'జన నాయగన్'లోని కొన్ని రాజకీయ నేపథ్య సన్నివేశాలు, కీలక సంభాషణలపై సెన్సార్ బోర్డు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో గత ఏడాది డిసెంబర్ నుంచి సర్టిఫికేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. అనంతరం రివైజింగ్ కమిటీ పరిశీలన, న్యాయపరమైన ప్రక్రియల తర్వాత చిత్రబృందం అవసరమైన మార్పులు చేసి చివరకు సెన్సార్ క్లియరెన్స్‌ను పొందింది.

## మాతృత్వం నా జీవితంలో అత్యంత అందమైన అధ్యాయం..

సమంత ఎమోషనల్

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన జీవితంలో అత్యంత ఆనందకరమైన దశను ఆస్వాదిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'మా ఇంటి బంగారం' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఆమె, ఇప్పుడు మాతృత్వాన్ని ఆహ్వానిస్తూ కొత్త జీవితానికి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా మాతృత్వం గురించి సమంత చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. తాజాగా మాట్లాడిన సమంత, తల్లి కావడం తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన అనుభూతి అని చెప్పారు. ప్రతి మహిళ జీవితంలో మాతృత్వం ఎంతో కీలకమైన దశ. ఈ క్షణాన్ని అనుభవించాలని చాలా కాలంగా కలలు కన్నాను. ఇప్పుడు ఆ అందమైన ప్రయాణం మొదలవుతోంది. ఈ కొత్త బాధ్యత నాకు కొత్త శక్తిని, కొత్త ఆలోచనలను ఇచ్చింది. ప్రతి రోజూ కొత్త విషయాలను నేర్చుకుంటూ ఈ ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నాను అని తెలిపారు.





## అతిథి పాత్రకు 15కోట్లు?

పారితోషికాల విషయంలో హీరోలతో పోటీపడుతూ తగ్గేదేలే అంటున్నారు అగ్ర కథానాయికలు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్స్ రెమ్యునరేషన్ కూడా రెండుమూడు కోట్లకు మించేది కాదు. కానీ ఇప్పుడు సినీ వ్యాపార సమీకరణాలు మారిపోయాయి. పాన్ ఇండియా ట్రెండ్‌తో పాటు నాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలకు ఆదరణ పెరగడంతో హీరోయిన్స్ సైతం భారీ పారితోషికాలను డిమాండ్ చేస్తున్నారు. దక్షిణాదితో పాటు హిందీలో అగ్ర కథానాయికలు పదికోట్లకు పైగా రెమ్యునరేషన్ అందుకోవడం సాధారణంగా మారింది. అయితే బాలీవుడ్ భామ అలియాభట్ అతిథి పాత్రకోసమే 15కోట్ల రెమ్యునరేషన్ స్వీకరించి ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. హిందీ సూపర్‌హిట్ హారర్ ఫిల్మ్ 'తుంబాడ్'కు సీక్వెల్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. సోహమ్‌షా హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిల్ బార్వే దర్శకుడు. ఇందులో అలియా కీలకమైన అతిథి పాత్రను పోషిస్తున్నది. కేవలం పదినిమిషాల నిడివిగల ఈ పాత్ర కోసం మేకర్స్ అలియాభట్‌కు 15 కోట్ల రెమ్యునరేషన్‌ను ఆఫర్ చేశారని తెలిసింది. పాన్ ఇండియా స్థాయిలో అలియాభట్‌కు ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని ఆమె కోరినంత పారితోషికాన్ని ఇచ్చారని బాలీవుడ్ ట్రేడ్‌వర్గాల్లో వినిపిస్తున్నది. త్వరలో ఈ సినిమా సెట్స్‌లో అలియాభట్ జాయిన్ కానుంది. ఈ సీక్వెల్‌లో నవాజుద్దీన్ సిద్ధికీ సైతం ఓ హీరోగా నటిస్తున్నారు. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.



## మారిందే వరసా.. నీకైనా తెలుసా..

త్రినాథ్‌వర్మ, యశ్వంత్ పెండ్యాల, తన్వీ నేగి, సహర్ కృష్ణన్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న రొమాంటిక్ థ్రిల్లర్ 'అదే నీవు అదే నేను'. కొండల్ దర్శకుడు. గోవిందు కాంద్రేగుల నిర్మాత. త్వరలోనే ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ కానున్నది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని పాటను మంగళవారం విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు వీవీ వినాయక్ పాటను లాంచ్ చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. 'మనసా మనసా..' అంటూ సాగే ఈ రొమాంటిక్ సాంగ్‌ని పూర్ణాచారి రాయగా, కనిష్క్ స్వరపరిచారు. జావెద్ అలీ ఆలపించారు. 'ఎన్నెన్నో వర్ణాలున్నా నీవు లేని వెలితేదో మిగిలున్నదే.. ఎన్నాళ్లకైనా నిన్ను చూశానన్న ఆనందం నా సొంతమే.. మారిందే వరసా.. నీకైనా తెలుసా.. మనసా.. మనసా..' అంటూ సాగే ఈ పాటను దర్శకుడు కొండల్ పొయెటిక్‌గా, సెన్సిబుల్‌గా తెరకెక్కించారని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రంలోని పాటలను ఆదిత్య మ్యూజిక్ విడుదల చేస్తున్నది.



# ఎరువుల ధరల పెంపుపై ఆగ్రహం

## రైతులపై అదనపు భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం: ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15:**



ఎరువుల ధరల పెంపుతో రైతులపై కేంద్ర ప్రభుత్వం అదనపు భారం మోపుతోందని రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ విమర్శించారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరగడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎరువుల ధరలను పెంచడం వల్ల చిన్న, సన్నకారు రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ముందుగా సాగు వ్యయాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటు ధరల్లో సరఫరా చేసి, పెంచిన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇచ్చే నిర్ణయాలు తీసుకోవాలని కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ కోరారు.

# బాల్కనీ పైనుంచి కింద పడ్డ తల్లీకూతుర

**(అర్జున్ సమాచారం, జులై. 7)ప్రతినిధి.**

బాల్కనీ పైనుంచి కిందపడి తల్లీకూతురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన గుజరాత్‌లో చోటుచేసుకుంది. సూరత్ లింబాయత్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇంటి బాల్కనీకి రైలింగ్ లేకపోవడంతో తల్లీకూతురు కిందపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే కూతురు లేచి స్పృహ కోల్పోయిన తల్లికి సాయం చేయడానికి ప్రయత్నించారు. స్థానికుల సాయంతో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరలవుతున్నాయి.

# హాస్టల్ విడిచి బయటకు వచ్చిన ఇంటర్ విద్యార్థులు

**మంచిర్యాల(అర్జున్ సమాచారం, జులై 15ప్రతినిధి )**

మంచిర్యాల జిల్లా చెన్నూరులోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకులంలో వసతుల సమస్యలతో 17 మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మంగళవారం రాత్రి హాస్టల్ విడిచి బయటకు వచ్చారు. ఎమ్మెల్యే సతీమణి సురేఖను కలిసి తమ ఇబ్బందులను వివరించారు. విద్యార్థుల సమస్యలను విన్న సురేఖ, వారిని జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీధర్కు అప్పగించి, సురక్షితంగా చెన్నూరుకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. గురుకులంలో వసతులను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల శ్రమ దోపిడీపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం: మొలుమూరి శ్రీనివాస్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15:**



రామగిరి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల శ్రమ దోపిడీని అరికట్టాలని, సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని బీజేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల నుంచి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు కనీస వేతనాలు కూడా చెల్లించకపోవడం ఆందోళనకరమన్నారు. రోజంతా కష్టపడి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు కొన్నిచోట్ల కాంట్రాక్ట్ కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించడం సరికాదని అన్నారుచాలా ప్రైవేట్ పాఠశాలల్లో ఉద్యోగులకు భవిష్యనిధి, ఉద్యోగుల రాష్ట్ర బీమా వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. పాఠశాలలపై పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి, కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు.ప్రైవేట్ ఉపాధ్యాయులకు కనీస వేతనాలు అమలు చేయడం, భవిష్యనిధి, ఉద్యోగుల రాష్ట్ర బీమా సౌకర్యాలు కల్పించడం, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్ పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## డివిజన్ అధ్యక్షుడు, కరీంనగర్ జోనల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.వి. చారి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15**



ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సంక్షేమం, వారి వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని మంథని డివిజన్ అధ్యక్షుడు, కరీంనగర్ జోనల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.వి. చారి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, ప్రభుత్వ గుర్తింపు వంటి అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సంఘం తరపున కృషి చేస్తామని చెప్పారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సభ్యులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని డాక్టర్ కె.వి. చారి స్పష్టం చేశారు.

# ఈ 20 మంటల్లో కేంద్ర ప్రభుత్వం

**ముంబై, జూలై 15 (అర్జున్ సమాచారం ప్రతినిధి )**



పర్యావరణ పరిరక్షణ, ముడిచమురు దిగుమతుల భారం తగ్గింపు పేరిట కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెడుతున్న ఈ-20 పెట్రోల్ విధానం ఇప్పుడు వాహనదారుల్లో తీవ్ర వ్యతిరేకతకు దారితీస్తోంది. అంతర్జాతీయ పరిస్థితులు, ఇంధన స్వయంసమృద్ధిని సాకుగా చూపి కేంద్రం ఈ ప్రత్యామ్నాయ ఇంధనాన్ని మార్కెట్లోకి తెచ్చినప్పటికీ.. దీనిపై ప్రజల్లో కనీస అవగాహన కల్పించడంలో ఇంధన శాఖ పూర్తిగా విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా బంకుల్లో సాధారణ పెట్రోల్ స్థానంలో ఇథనాల్ కలిపిన ఇంధనాన్ని బలవంతంగా పంపిణీ చేస్తుండటంతో వాహనదారులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఈ విధానం వల్ల వాహనాలు పాడవుతున్నాయనే ఆందోళన పెరుగుతున్నా ప్రభుత్వం మౌనం వహించడం మరింత దుమారానికి కారణమవుతోంది.ప్రస్తుతం రోడ్లపై ఉన్న పాత తరం బీఎస్-4 , బీఎస్-6 వాహనాల్లో చాలావరకు 20 శాతం ఇథనాల్ మిశ్రమానికి అనుకూలంగా లేవు. ఇథనాల్ ఎక్కువగా ఉన్న ఇంధనాన్ని వాడటం వల్ల బైకులు, కార్లలోని ఫ్యూయల్ లైన్లు, రబ్బర్ ట్యూబులు, ఇంజన్ భాగాలు తుప్పుపట్టి దెబ్బతింటున్నాయని మెకానిక్ రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి తోడు, ఈ-20 పెట్రోల్ వాడటం వల్ల వాహనాల మైలేజీ దాదాపు 5 నుంచి 10 శాతం వరకు తగ్గిపోతోందని వాహనదారులు వాపోతున్నారు. పర్యావరణం పేరుతో ఒక అంశాన్ని ప్రజలపై రుద్దేటప్పుడు.. వారిని మానసికంగా సిద్ధం చేసి, పాత వాహనదారులకు ప్రత్యామ్నాయం చూపించకుండా నేరుగా అమలు చేయడం వల్లే ఈ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.ప్రభుత్వ మౌనం , సరైన అవగాహన లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు, ప్రచారాలు ఊపందుకున్నాయి. ముఖ్యంగా దేశంలో ఇథనాల్ ప్రాజెక్టులను, పరిశ్రమలను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని టార్గెట్ చేస్తూ ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ ఇథనాల్ ఉత్పత్తి అంతా గడ్కరీ కుటుంబ సభ్యులకు లేదా ఆయన కుమారుల వ్యాపారాలకు లబ్ధి చేకూర్చేందుకే బలవంతంగా ప్రజలపై రుద్దుతున్నారనే టాక్ నెట్టింట బలంగా ప్రచారంలోకి వెళ్లిపోయింది. సాంకేతిక పరమైన నిర్ణయాలను ప్రజలకు శాస్త్రీయంగా వివరించకపోవడం వల్లనే, ఈ పథకం కాస్తా ఒక ప్రైవేట్ వ్యాపార ప్రయోజనంగా జనం నోళ్లలో నానాల్సి వస్తోంది.ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వమైనా పెద్ద మార్పులను తీసుకువచ్చేటప్పుడు వినియోగదారులకు ఎంపిక చేసుకునే హక్కును కల్పించాలి. కానీ ఈ-20 విషయంలో కేంద్రం తాము ఏం చేసినా ప్రజలు భరించక తప్పదనే రీతిలో వ్యవహరించిందనే విమర్శలు వస్తున్నాయి. బంకుల్లో ఈ-10 లేదా సాధారణ పెట్రోల్ దొరక్కపోవడంతో వాహనదారులు గత్యంతరం లేక ఈ-20 వాడాల్సి వస్తోంది. ఏ పర్యావరణ ప్రయోజనాల కోసం ఈ పథకాన్ని తెచ్చారో, దానికి భిన్నంగా వాహనాల రిపేర్ ఖర్చులు భరించలేక సామాన్యుడు తీవ్ర అసంతృప్తితో ఉన్నాడు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బంకుల్లో స్వచ్ఛమైన పెట్రోల్‌ను కూడా అందుబాటులో ఉంచడంతో పాటు, వాహనాల భద్రతపై స్పష్టమైన భరోసా ఇవ్వాల్సి ఉంది.

# సింగరేణి భరోసా యాత్ర విజయవంతం.. కార్మికుల పట్ల మరింత బాధ్యత పెరిగింది: అరుకాల ప్రసాద్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15:**



సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల ఉద్యోగ భద్రత, సంక్షేమం, కార్మిక సమస్యల పరిష్కారం లక్ష్యంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన రెండు రోజుల సింగరేణి భరోసా యాత్ర కొత్తగూడెం నుంచి మందమర్రి వరకు విజయవంతంగా ముగిసిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎస్సీఎంకేఎస్--బీఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుకాల ప్రసాద్ తెలిపారు. యాత్రలో వేలాది మంది సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని తమ ఐక్యతను, సంస్థ పట్ల ఉన్న బాధ్యతను చాటారని పేర్కొన్నారు.భరోసా యాత్ర విజయవంతం కావడంతో కార్మికుల పట్ల ఎస్సీఎంకేఎస్--బీఎంఎస్‌పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం ద్వారా కార్మికుల ఉద్యోగ భద్రతకు కేంద్ర ప్రభుత్వం భరోసా కల్పించిందని చెప్పారు. ఈ బొగ్గు బ్లాక్ ద్వారా సుమారు 45 సంవత్సరాల పాటు సంస్థకు ఆదాయం లభించడంతో పాటు, ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి, సుమారు 1,200 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించారు.సింగరేణిపై రాజకీయ జోక్యం, అవినీతిని అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.54 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేయడం కార్మికుల్లో విశ్వాసాన్ని పెంచిందన్నారు.సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, 12వ వేతన ఒప్పందం అమలు, మెడికల్ బోర్డు ఏర్పాటు, ఆధారితులకు ఉద్యోగాలు, కార్మిక సంక్షేమం, సంస్థ విస్తరణ వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఎస్సీఎంకేఎస్--బీఎంఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని అరుకాల ప్రసాద్ స్పష్టం చేశారు.భరోసా యాత్ర విజయవంతానికి సహకరించిన కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈటెల రాజేందర్, అంజిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, రామారావు పటేల్, చందుపట్ల సునీల్ రెడ్డి, రౌత్ రమేష్, ఉష్కామల్ల వంశీ, విద్యాసాగర్, ఎండి జానీ, పాక కృష్ణ, రాజ మహేందర్ రెడ్డి, మర్రి సంతోష్, మీనుగు సంతోష్, కందుల మహేష్, దాసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడింది బీజేపీయే.. భట్టి విక్రమార్క వాస్తవాలు గుర్తు చేసుకుని మాట్లాడాలి: చందుపట్ల సునీల్‌రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 15:**

సింగరేణి పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, మంథని అభివృద్ధే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని, సింగరేణి విషయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వాస్తవాలు గుర్తు చేసుకుని మాట్లాడాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు.మంథనిలోని రామ్‌రెడ్డి కాంప్లెక్స్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి నాయకత్వంలో చేపట్టిన సింగరేణి భరోసా యాత్ర కార్మికులు, ప్రజల్లో కొత్త విశ్వాసాన్ని నింపిందన్నారు. ఈ యాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారని తెలిపారు.మంథని ప్రాంతంలో బొగ్గు, గోదావరి జలాలు, ఇసుక వంటి సహజ వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కొరతతో అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. గతంలో లక్షా నలభై వేల మందికి పైగా ఉద్యోగులు పనిచేసిన సింగరేణిలో ప్రస్తుతం సుమారు 35 వేల మంది మాత్రమే ఉన్నారని, దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలే కారణమని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వానికి సంస్థలో 51 శాతం వాటా ఉన్నప్పటికీ సింగరేణిని బలోపేతం చేయకుండా ఆదాయ వనరుగా మాత్రమే ఉపయోగించుకుందని విమర్శించారు. ప్రభుత్వ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సింగరేణిపై ఆర్థిక భారం పెరిగి, కార్మికుల జీతాలు, ఇంక్రిమెంట్లు, బోనస్‌లపై ప్రభావం పడిందన్నారు.2013--14లో బొగ్గు గనుల కేటాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు పాత కేటాయింపులను రద్దు చేసి వేలం విధానాన్ని అమలు చేయాలని ఆదేశించినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల బ్లాక్--2ను నేరుగా సింగరేణికి కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ



కేటాయింపులో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు.తాడిచెర్ల బ్లాక్--2 కేటాయింపుతో మైనింగ్, అనుబంధ పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పడి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, మంథని కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.ఏఎమ్మార్ సంస్థ స్థానిక ప్రజల భూములు తీసుకున్నప్పటికీ స్థానిక యువతకు తగిన ఉద్యోగాలు కల్పించడం లేదని ఆరోపించిన ఆయన, వెంటనే స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో కొండపాక సత్యప్రకాశ్, బోగోజు శ్రీనివాస్, సిలివేరి సతీష్, లక్ష్మణ్, అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నుండి యూ.కేకు బియ్యం ఎగుమతులు

## లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్

**నిజామాబాద్, ప్రతినిధి.అర్జున్ సమాచారం జూలై 15**

భారత్--యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (జశీఎజూతీవష్ట్రవఅంఱజవ జుషశీఅశీఎఱష ఏతీుఎవ ాూస్త్రతీవవఎవత్ – జజుూూ) ద్వారా ఎగుమతులకు లభిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ నిజామాబాద్ నగరంలోని గజానన్ రైస్ మిల్ యాజమాన్యం యునైటెడ్ కింగ్‌డమ్‌కు బియ్యం ఎగుమతులకు అనుమతులు సాధించింది. ఈ మేరకు గజానన్ రైస్ మిల్లు నుండి యూ.కే కు ఎగుమతి అవుతున్న సోనా మసూరి ఎక్స్పోర్ట్ క్వాలిటీ బియ్యం నిల్వలతో కూడిన వాహనాలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి



లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఈటీఏ అమలుతో భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో మరింత ప్రాధాన్యత లభిస్తోందని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణలో నాణ్యమైన వరి ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన నిజామాబాద్ జిల్లా నుంచి యూకేకు బియ్యం ఎగుమతులు ప్రారంభం కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన బియ్యాన్ని ఉత్పత్తి చేసి విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని దేశాలకు కూడా జిల్లా నుంచి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెరిగేలా అధికారులు, ఎగుమతిదారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, గజానన్ రైస్ మిల్ ప్రతినిధి హితేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.